# ప్రతిభ గ్రూప్స్ ప్రత్యేకం



★ గ్లోబల్ హంగర్ ఇండెక్స్ - 2016 ప్రకారం 0-5 సంవత్సరాల వయసు వారిలో 38.7% పిల్లలు పౌష్టికాహార లోపాన్ని ఎదుర్కొంటున్నారు.
★ 'వడ్డీరేటు విధానం' అనేది ఆర్‌బీఐ ద్రవ్య విధానంలో ఒక భాగం.
★ ఉద్యోగులకు 'కరవు భత్యం' నిర్ధారణకు వినియోగదారుల సూచికను పరిగణనలోకి తీసుకుంటారు.
★ జాతీయాదాయానికి అధికంగా దోహదం చేసేది సేవల రంగం.

# 'ద్వీప అభివృద్ధి సంస్థ' ఛైర్మన్ ఎవరు...?



రచయిత
- డాడి నారాయణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్

## భారత ఆర్థిక వ్యవస్థ

**1.** 2017-18 కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి ఇవ్వ దలచిన పరపతి లక్ష్యం?
1) రూ. 2.5 లక్షల కోట్లు 2) రూ. 5.5 లక్షల కోట్లు
3) రూ. 8.5 లక్షల కోట్లు 4) రూ. 10 లక్షల కోట్లు

**2.** 2017-18 కేంద్ర బడ్జెట్ ప్రకారం రూ. 50 లక్షల నుంచి కోటి రూపాయల వరకు ఆదాయం ఉన్నవారిపై విధించ దలచిన సర్‌ఛార్జి (Surcharge) ఎంత శాతం?
1) 20% 2) 15% 3) 10% 4) 5%

**3.** 2017 ఫిబ్రవరి 8 న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించిన ద్రవ్య విధానంలో కిందివాటిలో దేనిలో మార్పు సంభవించింది?
1) రెపో రేటు (Repo Rate)
2) నగదు నిల్వల నిష్పత్తి (CRR)
3) చట్టబద్ధ ద్రవ్యత్వ నిష్పత్తి (SLR)
4) పై రేట్లలో దేనిలోనూ మార్పు చేయలేదు

**4.** 2017 ఫిబ్రవరి 8 న ఆర్‌బీఐ ప్రకటించిన ద్రవ్య విధానంలో పేర్కొన్న రెపో రేటు ఎంత?
1) 6% 2) 6.25% 3) 6.5% 4) 6.75%

**5.** 2016-17 ఆర్థిక సర్వే ప్రకారం వ్యవసాయ అనుబంధ రంగాల్లో ప్రాతిపదిక ధరల్లో సాధించిన స్థూల విలువ మదింపు (GVA) వృద్ధి రేటు ఎంత? (ముందస్తు అంచనాలు)
1) 4.1% 2) 3.1% 3) -0.2% 4) 1.5%

**6.** 2016-17 లో పారిశ్రామిక రంగంలో ప్రాతిపదిక ధరల్లో ముందస్తు అంచనాల ప్రకారం సాధించిన స్థూల విలువ మదింపు (GVA) వృద్ధి రేటు ఎంత?
1) 4.5% 2) 5.2% 3) 3.9% 4) 6.3%

**7.** 2016-17 ఆర్థిక సర్వే ప్రకారం స్థిర ధరల్లో 2017-18 నాటికి సాధించదలచిన జీడీపీ వృద్ధి రేటు ఎంత?
1) 6.5 - 7.0% 2) 6.75 - 7.25%
3) 6.75 - 7.5% 4) 7 - 7.75%

**8.** 2016-17 మొదటి ముందస్తు అంచనాల ప్రకారం జీడీపీలో సాధించిన వృద్ధి రేటు?
1) 7.1% 2) 7.2% 3) 7% 4) 6.5%

**9.** 2015-16 లో నాలుగో ముందస్తు అంచనాల ప్రకారం మొత్తం ఆహారధాన్యాల ఉత్పత్తి ఎన్ని మిలియన్ (MT) టన్నులు?
1) 250.30 MT 2) 251.80 MT
3) 261.40 MT 4) 252.22 MT

**10.** కింది ఏ సంవత్సరంలో అధిక ఆహారధాన్యాల ఉత్పత్తి సాధ్యమైంది?
1) 2010-11 2) 2011-12
3) 2013-14 4) 2014-15

**11.** 2011 జనాభా లెక్కల ప్రకారం కిందివాటిలో అధిక ముస్లిం జనాభా వృద్ధిని నమోదు చేసుకున్న ప్రాంతం?
1) లక్షద్వీప్ 2) జమ్మూ, కశ్మీర్
3) అసోం 4) కేరళ

**12.** 2011 జనాభా లెక్కల ప్రకారం కిందివారిలో అధిక పురుష - స్త్రీ నిష్పత్తిని నమోదు చేసుకున్న మతస్థులు? (అంటే పురుషుల కంటే స్త్రీలు అధికంగా ఉండటం)
1) సిక్కులు 2) జైనులు
3) క్రిస్టియన్లు 4) బౌద్ధులు

**13.** 14 వ ఆర్థిక సంఘం ఎంత శాతం నిధులను జనాభా ప్రాతిపదికన రాష్ట్రాలకు పంపిణీ చేయమని సూచించింది?
1) 15.5% 2) 17.5% 3) 18% 4) 18.5%

**14.** 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రాల ద్వారా స్థానిక సంస్థలకు నిధులను పంపిణీ చేయడానికి 14 వ ఆర్థిక సంఘం సూచించిన జనాభా, ప్రాంతం నిష్పత్తి ఎంత?
1) 70 : 30 2) 60 : 40 3) 80 : 20 4) 90 : 10

**15.** 2016-17 బడ్జెట్ ప్రకారం ప్రతి రూపాయిలో వడ్డీ చెల్లింపులకు వెళ్లేది?
1) 12 పైసలు 2) 13 పైసలు
3) 19 పైసలు 4) 20 పైసలు

**16.** 2016-17 కేంద్ర బడ్జెట్‌లో సెక్షన్ 87 A ప్రకారం వ్యక్తిగత ఆదాయపు పన్నుకు అదనంగా ఇస్తున్న పన్ను రిబేటు పరిమితి రూ. 2,000 నుంచి ఎంత వరకు ఇస్తున్నారు?
1) రూ. 3,000 వరకు 2) రూ. 4,000 వరకు
3) రూ. 4,500 వరకు 4) రూ. 5,000 వరకు

**17.** 2017-18 బడ్జెట్‌లో రాజకీయ పార్టీలకిచ్చే విరాళాలను ఎంత సూచించారు?
1) రూ. 2,000 2) రూ. 3,000
3) రూ. 5,000 4) రూ. 10,000

**18.** యూరో (€) కరెన్సీ క్లబ్‌లో ఇటీవల చేరిన 19 వ సభ్యత్వ దేశం?
1) కజకిస్థాన్ 2) లాత్వియా
3) లిత్వేనియా 4) తుర్క్‌మెనిస్థాన్

**19.** 2011-12 కొత్త ప్రాతిపదిక సంవత్సరం (Base Year) ఆధారంగా జీడీపీని కింది ఏ ధరల్లో లెక్కిస్తున్నారు?
1) ఉత్పత్తి కారకాల ధరలు 2) మార్కెట్ ధరలు
3) సగటు మార్కెట్ ధరలు 4) పోటీ ధరలు

**20.** 2016-17 లో జీడీపీలో కోశ లోటు (Fiscal Deficit)?
1) 2.9% 2) 2.8% 3) 3.0% 4) 3.5%

**21.** 2015 - 20 విదేశీ వ్యాపార విధానం ప్రకారం 2020 నాటికి ఎగుమతుల ద్వారా సాధించదలచిన లక్ష్యం? (బిలియన్ డాలర్లలో)
1) $ 900 బిలియన్స్ 2) $ 800 బిలియన్స్
3) $ 950 బిలియన్స్ 4) $ 850 బిలియన్స్

**22.** 2017-18 బడ్జెట్‌లో ప్రతి రూపాయిలో వడ్డీ చెల్లింపులకు వెళ్లేది?
1) 16 పైసలు 2) 17 పైసలు
3) 18 పైసలు 4) 15 పైసలు

**23.** 2017-18 బడ్జెట్‌లో ప్రతి రూపాయిలో సబ్సిడీలకు వెళ్లేది ఎంత?
1) 9% 2) 10% 3) 11% 4) 12%

**24.** 2016-17 ఆర్థిక సర్వే ప్రకారం జీడీపీలో స్థూల స్థిర మూలధన సంచయనం (GFCF) ఎంత శాతంగా అంచనా వేశారు?
1) 26.3% 2) 27.4% 3) 26.5% 4) 26.6%

**25.** ఎన్ని కోట్ల కార్పస్ (Corpus) నిధితో ముద్రా (MUDRA) బ్యాంకు ఏర్పాటు చేశారు?
1) రూ. 11,000 కోట్లు 2) రూ. 20,000 కోట్లు
3) రూ. 25,000 కోట్లు 4) రూ. 30,000 కోట్లు

**26.** నిక్కీ (NIKKEI) దేన్ని సూచిస్తుంది?
1) టోక్యో (Tokyo) షేర్ మార్కెట్ సూచిక
2) జపాన్ కేంద్ర బ్యాంకు
3) జపాన్ విదేశీ మారక ద్రవ్య మార్కెట్
4) జపాన్ ఎలక్ట్రానిక్ కంపెనీ

**27.** 2017 ఫిబ్రవరి 8 న ఆర్‌బీఐ ద్రవ్య విధాన సమీక్షలో చట్టబద్ధ ద్రవ్యత్వ నిల్వల నిష్పత్తి ఎంత? (SLR)
1) 20% 2) 20.5% 3) 20.75% 4) 21%

**28.** ఆర్‌బీఐ పేర్కొన్న సున్నిత రంగం (Sensitive Sector) అంటే...?
1) మూలధన మార్కెట్
2) రియల్ ఎస్టేట్ (స్థిరాస్తి వ్యాపారం)
3) వస్తువుల మార్కెట్ 4) పైవన్నీ

**29.** పెట్రోల్, డీజిల్‌లపై 'నియంత్రిత ధరలను' ఎత్తివేయాలని సూచించిన కమిటీ?
1) విజయ్ కేల్కర్ 2) కిరిట్ ఎస్. పరేఖ్
3) అభిజిత్ సేన్ 4) సురేష్ తెందూల్కర్

**30.** 'ద్వీప అభివృద్ధి సంస్థ' (Island Development Authority) కి ఛైర్మన్‌గా వ్యవహరించేది ఎవరు?
1) రాష్ట్రపతి 2) కేంద్ర ఆర్థిక మంత్రి
3) కేంద్ర హోంమంత్రి 4) ప్రధానమంత్రి

**31.** 'ఆసియా అవస్థాపనా అభివృద్ధి బ్యాంకు' (AIIB) గా 2015 లో ఏర్పడిన బ్యాంకులో అధిక వాటా మూలధనం కలిగిన దేశం ఏది?
1) రష్యా 2) ఇండియా
3) చైనా 4) ఆస్ట్రేలియా

**32.** కిందివాటిలో ఏ ఆదాయస్థాయి దాటిన వారికి గ్యాస్ సిలిండర్ (LPG) సబ్సిడీని ఉపసంహరిస్తున్నారు?
1) 5 లక్షల ఆదాయం పైబడినవారు
2) 7 లక్షల ఆదాయం పైబడినవారు
3) 10 లక్షల ఆదాయం పైబడినవారు
4) 12 లక్షల ఆదాయం పైబడినవారు

**33.** 'కుటీర్ జ్యోతి' పథకం ఎవరి కోసం ఉద్దేశించింది?
1) గ్రామీణ పరిశ్రమల కోసం
2) గ్రామీణ యువత ఉపాధి కోసం
3) వ్యవసాయ బీమా కోసం
4) బీపీఎల్‌కి దిగువన ఉన్న గ్రామీణ కుటుంబాలకు విద్యుత్ సదుపాయం కోసం

**34.** పారిశ్రామిక కార్మికుల వినియోగధరల సూచిక ప్రాతిపదికను 1982 నుంచి ఏ సంవత్సరానికి మార్చు చేశారు?
1) 1999 2) 2000 3) 2001 4) 2009

**35.** ఆర్‌బీఐ ద్రవ్య సరఫరాలో కనీస బంగారు నిల్వల మొత్తం విలువ ఎంత?
1) రూ. 85 కోట్లు 2) రూ. 115 కోట్లు
3) రూ. 150 కోట్లు 4) రూ. 200 కోట్లు

**36.** బడ్జెట్ లోటును అధిగమించడానికి 'Adhoc Treasury Bill' స్థానంలో 'Ways and Means Advances' విధానాన్ని ఆర్‌బీఐ ఎప్పుడు ప్రవేశపెట్టింది?
1) 1997 ఏప్రిల్ 1 2) 1998 ఏప్రిల్ 1
3) 1996 మార్చి 31 4) 1999 జనవరి 1

**37.** గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్ (Global Innovation Index) - 2016 లో భారతదేశ ర్యాంకు?
1) 62 2) 63 3) 64 4) 66

**38.** గ్లోబల్ హంగర్ ఇండెక్స్ (Global Hunger Index) - 2016 లో భారతదేశ ర్యాంకు?
1) 96 2) 97 3) 98 4) 100

**39.** 2011 జనాభా లెక్కల ప్రకారం అధిక గ్రామీణ జనాభా ఉన్న రాష్ట్రం?
1) బిహార్ 2) ఆంధ్రప్రదేశ్
3) ఉత్తర్ ప్రదేశ్ 4) తెలంగాణ

**40.** 2011 జనాభా లెక్కల ప్రకారం పట్టణ - గ్రామీణ జనాభా నిష్పత్తి?
1) 30 : 70 2) 31 : 69
3) 40 : 70 4) 32 : 68

**41.** 2017 - 18 బడ్జెట్ ప్రకారం కోటి రూపాయల ఆదాయం పైబడిన వారికి విధించే సర్‌ఛార్జి?
1) 10% 2) 12% 3) 15% 4) 20%

**42.** 2011 జనాభా లెక్కల ప్రకారం అధిక పట్టణ జనాభా ఉన్న రాష్ట్రం ఏది?
1) కేరళ 2) తమిళనాడు
3) పంజాబ్ 4) మహారాష్ట్ర

**43.** 'పొదుపు మిగులు' ఉన్న రంగం ఏది?
1) ప్రభుత్వ రంగం 2) గృహ రంగం
3) వ్యాపార రంగం 4) పారిశ్రామిక రంగం

**44.** 2017 - 18 బడ్జెట్ ప్రకారం కిందివాటిలో ఒక రూపాయిలో అధిక భాగం ఆదాయం దేన్నుంచి లభిస్తోంది?
1) ఆదాయపు పన్ను 2) సేవా పన్ను
3) కార్పొరేట్ పన్ను 4) కస్టమ్స్ సుంకాలు

**45.** వరల్డ్ ఎకనామిక్ ఔట్‌లుక్ (World Economic Outlook) అనే నివేదికను ప్రచురించేది ఎవరు?
1) IMF 2) IBRD 3) WTO 4) UNCTAD

**46.** వరల్డ్ ఇన్వెస్ట్‌మెంట్ రిపోర్ట్ (World Investment Report) ను వెలువరించేది?
1) IMF 2) IBRD 3) UNCTAD 4) WTO

**47.** 2011 జనాభా లెక్కల ప్రకారం స్త్రీల అక్షరాస్యతలో కేరళ ప్రథమస్థానంలో ఉండగా, ద్వితీయ స్థానంలో ఉన్న రాష్ట్రం ఏది?
1) అసోం 2) గోవా
3) మేఘాలయ 4) మిజోరాం

**48.** గ్రామీణ కుటుంబాల్లో ఎంత శాతం వ్యవసాయమే జీవనాధారంగా జీవిస్తున్నారు?
1) 20% 2) 30% 3) 35% 4) 45%

**49.** అత్యల్ప 'శిశు మరణాలు' నమోదైన రాష్ట్రం ఏది?
1) కేరళ 2) గోవా
3) మహారాష్ట్ర 4) ఆంధ్రప్రదేశ్

**50.** స్మార్ట్ మనీ (Smart Money) అనే పదం దేనికి ఉద్దేశించింది?
1) అంతర్జాల బ్యాంకింగ్ 2) ప్రజల వద్ద నగదు
3) క్రెడిట్ కార్డ్ 4) బ్యాంకు వద్ద నగదు

**51.** 2017-18 బడ్జెట్ అంచనాల ప్రకారం జీడీపీలో అతి తక్కువ లోటు ఉన్నది...?
1) రెవెన్యూ లోటు 2) కోశ లోటు
3) మూలధన లోటు
4) ప్రాథమిక (Primary) లోటు

**52.** ఉత్తర్ ప్రదేశ్ గోధుమ ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్నప్పటికీ, ఒక హెక్టారుకు గోధుమ ఉత్పత్తిలో అధిక ఉత్పాదకత సాధిస్తున్న రాష్ట్రం ఏది?
1) పంజాబ్ 2) హరియాణా
3) రాజస్థాన్ 4) మధ్యప్రదేశ్

**53.** ఇన్‌సైడర్ ట్రేడింగ్ (Insider Trading) దేనికి ఉద్దేశించింది?
1) లాటరీలు 2) గుర్రపు పందేలు
3) షేర్ మార్కెట్ 4) విదేశీ వ్యాపారం

### జవాబులు

| | | | | |
|---|---|---|---|---|
| 1-4 | 12-3 | 23-2 | 34-3 | 45-1 |
| 2-3 | 13-2 | 24-4 | 35-2 | 46-3 |
| 3-4 | 14-4 | 25-2 | 36-1 | 47-4 |
| 4-2 | 15-3 | 26-1 | 37-4 | 48-2 |
| 5-1 | 16-4 | 27-3 | 38-2 | 49-1 |
| 6-2 | 17-1 | 28-4 | 39-3 | 50-3 |
| 7-3 | 18-3 | 29-2 | 40-2 | 51-4 |
| 8-1 | 19-2 | 30-4 | 41-3 | 52-1 |
| 9-4 | 20-4 | 31-3 | 42-4 | 53-3. |
| 10-3 | 21-1 | 32-3 | 43-2 | |
| 11-1 | 22-3 | 33-4 | 44-3 | |

మీ అభిప్రాయాలు పంపాల్సిన ఈమెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net